## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**విశాలాంధ్ర నరసాపురం:** ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల 1975 - 1979 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. వివిధ రంగాలలో స్థిరపడి 44 సంవత్సరాల తర్వాత కలిసిన వారు పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకుని తమ వంతుగా పాఠశాలకు రూ.5 వేలు త్రాగు నీరు కొరకు, 10 వ తరగతి లో మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకరంగా రూ. 1500 ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పి. ఉషాకనుల(వనిత క్లబ్ ప్రెసిడెంట్)ఎమ్. చిత్ర భాను, వి. సుజాత, ఎ. కృప, సిహెచ్ . సరోజిని, ఎ.రాజేశ్వరి, ఎ. ఛాయా దేవి, జై రేచల్ సుచెట్, నాగవేణి, వి.రంగమణి, వై నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

## విలేకరి పై దాడి ..

### ఖండించిన జర్నలిస్ట్ సంఘం...

**విశాలాంధ్ర- నరసాపురం:** గొంది గ్రామంలో ఒక వ్యక్తి విలేకరిపై ఆదివారం దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే ఓటర్ జాబితాలో గొంది గ్రామంలో లేని వ్యక్తి పేరు నమోదయింది. ఈ విషయం తెలుసుకున్న విలేకరి వార్త రాశాడు. వార్త రాసిన విలేకరిపై సదరు వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. పంచాయతీ కార్యాలయం వద్దకు రమ్మని ఫోన్ చేయగా అక్కడకు వెళ్లిన విలేకరి పై దౌర్జన్యానికి దిగి చేతిలో ఉన్న సెల్ ఫోను లాక్కొని నేలపై విసిరి కొట్టాడు. దీంతో సెల్ఫోన్ పూర్తిగా ధ్వంసం అయింది. విలేకరి పై వ్యక్తిగత దూషణలతో దుర్భాషలాడుతూ భౌతిక దాడికి పాల్పడ్డాడు.ఈ విషయాన్ని విలేకరి నరసాపురం జర్నలిస్ట్ సంఘం దృష్టికి తీసుకువచ్చారు. సంఘం ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్లో విలేకరిపై దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తిపై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పైపోలీసు దర్యాప్తు ప్రారంభించారు. విలేకరిపై దాడి సంఘటనను జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

## రామకోటయ్య గూటికి వైసీపీ- టీడీపీ నేతలు...

**విశాలాంధ్ర-చాట్రాయి:** స్వతంత్ర అభ్యర్థి నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య గూటికి వైసిపి టిడిపి ప్రముఖ నేతలు చేరుకున్నారు. ఆదివారం చాట్రాయి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైసీపీ ప్రముఖ నాయకులు చాట్రాతి రమాకాంత్ బెనర్జీ, దీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన సీనియర్ నాయకులు రాంబాబు మండలంలోని తుమ్మగూడెం గ్రామంలో వారి నివాసంలో రామకోటయ్యతో కలిసి పని చేస్తామని ప్రకటించారు. రామకోటయ్య వారికి స్వాగతం పలికారు. మర్లపాలెం గ్రామానికి చెందిన తెదేపా మండల మాజీ అధ్యక్షులు ఓబిళ్ళనేని సాయిబాబా రామకోటయ్యకు మద్దతు తెలిపి కలిసి పనిచేస్తానని ప్రకటించారు. మర్లపాలెం గ్రామంలో సాయిబాబా నివాసానికి వెళ్లి రామకోటయ్య ఆయనకు స్వాగతం పలికారు.

## భయపడకుండా...... బతకండీ...

### - మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య

**విశాలాంధ్ర చాట్రాయి:** భయపడకుండా బతకండీ ....మీ వెంట నేనుంటానని నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య భరోసా ఇచ్చారు.వైసిపి కంచుకోట అయిన చాట్రాయి మండలం పోతనపల్లి గ్రామంలో దళితవాడకు స్వాతంత్ర్య అభ్యర్థి చిన్నం రామకోటయ్య రావడంతో పిల్లలు పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున రామకోటయ్య వద్దకు వచ్చి సమస్యలను ఏకరువు పెట్టారు.కనీసం డ్రైనేజీ సక్రమంగా లేక చినుకు పడితే మురికి నీరు ఇళ్ళలోకి వస్తుందని వీధి వీధి తిప్పి సమస్యలను ప్రత్యక్షంగా చూపించి వారి ఆవేదన వ్యక్తం చేశారు.స్మశానం లో నీటి సమస్యను వివరించారు.నివాసప్రాంతాలలో తాగునీటి సమస్యను వివరించారు.స్పందించిన రామకోటయ్య స్మశాన వాటికలో బోరు తన సొంత ఖర్చులతో వెంటనే వేయిస్తానని ,చర్చిలో మరమ్మతులు చేయిస్తామన్నారు.తాను ఎంఎల్ఏ అయిన తరువాత ప్రతీసమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**మీ వెంటే మేము ఉంటాం....!**

తుమ్మలపల్లి సుధాకర్ పంచాయితీ వార్డు సభ్యులు దారావతు కృష్ణా లాజరు తదితరులు రామకోటయ్య కు మద్దతు తెలిపారు. రామకోటయ్యను సత్కరించారు.రామకోటయ్య వారికి స్వాగతం పలికారు.చిన్నంపేట మాజీ సర్పంచ్ కునికేరి నాగమల్లేశ్వరరావు సృజన రావు మాజీ ఎంపీటీసీ రమేష్ చీపురుగూడెం మాజీ ఎంపీటీసీ మేకల చందూ నరసింహారావు పాలెం మాజీ ఎంపీటీసీ అత్తునూరి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**విశాలాంధ్ర-టీ నరసాపురం:** నాటుసార విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి నట్లుగా ఎస్ ఐ బి సురేంద్ర కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బందంచర్ల గ్రామానికి చెందిన వ్యక్తి ప్రభుత్వంచే నిషేధించబడిన నాటుసార విక్రయిస్తున్నాడనే సమాచారంతో ఆదివారం తన సిబ్బందితో దాడి 9లీటర్ల నాటుసార స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## యువతి అదృశ్యంపై కేసు నమోదు

**విశాలాంధ్ర-టీ నరసాపురం:** యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసి నట్లుగా ఎస్ ఐ బి సురేంద్ర కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బండివారిగూడెం గ్రామానికి చెందిన యువతి ఇంటర్మీడియట్ వరకు చదివి ప్రస్తుతం ఇంటి వద్దనే వుంటూ కూలి పనులకు వెళుతుంది. ఈ నెల 20వ తేదీ రాత్రి 8గంటలకు ఎవరికీ చెప్పకుండా వెళ్ళి పోయింది. చుట్టుపక్కల బంధువుల ఇళ్ల వద్ద వెతికిన ఆచూకీ తెలియలేదు. యువతి తండ్రి ఫిర్యాదుతో ఎస్ ఐ బి సురేంద్ర కుమార్ ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కొమ్మరలో గోగులమ్మ అమ్మ జాతర

**విశాలాంధ్ర - గణపవరం:** గణపవరం మండలం జల్లి కొమ్మర గ్రామంలో గోగులమ్మ తల్లి జాతర మహోత్సవాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు గ్రామస్తుల ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదలు స్వీకరించిన ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు, టిడిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఈ మహోత్సవంలో విడివిడిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తోట శ్రీను, గ్రామ అధ్యక్షులు మద్దాల మహంకాళి , చిన్నం ఆనంద్ ,మద్దాల కల్యాణ రాజు, మద్దాల రాంబాబు, ఆవుల రామాంజనేయులు, వంగ రఘు, ఉంగుటూరు నియోజకవర్గం వీర మహిళ నిమ్మల మౌనిక, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ఇందుకూరి రామకృష్ణంరాజు, కవల కోదండ రాంబాబు, జనసేన, టిడిపి, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూరం కోసిని పరామర్శించిన సూర్య తేజ

**విశాలాంధ్ర-ఏలూరు:** ఏలూరు జిల్లా కుక్కునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న కూరం కోసిని ఆదివారం కె ఆర్ పురం ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎక్స్ అఫీషియో జాయింట్ కలెక్టర్ యం.సూర్య తేజ పరామర్శించి తల్లి, బిడ్డ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పి హెచ్ సి మెడికల్ సిబ్బంది, పార మెడికల్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, వారిని కూరం కోసి ఆరోగ్య పరిస్థితి, ఆస్పత్రి కి వచ్చిన సందర్భంలో ఎదురైన సంఘటనల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.కుక్కునూరు మండలం,జిన్నెల గూడెంకు చెందిన కూరం సన భార్య కూరం కోసి ఈనెల 26 వ తేదీ ఉదయం పురిటి నొప్పులు మొదలైన వెంటనే సుమారు ఉదయం 7.30ప్రాంతంలో అశా కార్యకర్త కి సమాచారం అందించారన్నారు. ఆశ కార్యకర్త వెనువెంటనే సచివాలయం ఎ.ఎన్ యం, మెడికల్ ఆఫీసర్ వారికి సమాచారం అందించాగా,వారు ఫీడర్ అంబులన్స్ కు, మిగిలిన మెడికల్ సిబ్బందికి సమాచారం ఇవ్వడం జరిగింది. కూరంకోసి ని దగ్గరలో ఉన్న రోడ్డు మార్గానికి వాహనం వెళ్ళ గలిగే చోటుకు డోలి ద్వారా పేషెంట్ని తీసుకువచ్చి అక్కడి నుండి మెడికల్ సిబ్బంది సహాయంతో పి హెచ్ సి వరకు వాహనం ద్వారా పేషెంట్ ని చేర్చడం జరిగింది. తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు. వారికి ఆరోగ్య పరంగఇంకా ఏమైనా ఆరోగ్య అవసరతలు ఉంటే మెరుగైన వైద్యం అందిచాలని వైద్యులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఈ సందర్భంగా సకాలములో స్పందించిన వైద్యశాఖ అధికారి, ఇతర యంత్రాంగాన్ని ప్రాజెక్ట్ అధికారి సూర్య తేజ అభినందించారు.

# ఉపాధ్యాయ నియామకాలు వెంటనే చేపట్టాలి

### ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.సాయిశ్రీనివాస్

**విశాలాంధ్ర - కాకినాడ :** విద్యాహక్కు చట్టాన్నునుసరించి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయ ఖాళీలు భర్తీచేస్తూ, జిల్లా నియామక కమిటీ(డిఎస్సి) ద్వారా నియామకాలు చేపట్టేందుకు వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలని ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు యన్ సాయిశ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు స్థానిక రామారావుపేటలోని ఎస్టియు విద్యాభవన్లో జరిగిన కాకినాడ జిల్లా ఎస్టియు కౌన్సిలు సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం జిఒ 117 ద్వారా పాఠశాలల విలీనీకరణ చేపట్టి ఉపాధ్యాయ పోస్టులన గననీయంగా తగ్గించే, ఆ మేరకు ఉపాధ్యాయులపై మోయలేని తీవ్ర భారాన్ని మోపిందని, ఇందువల్ల అనేక జిల్లాలలో ఉపాధ్యాయ పోస్టులు మిగులుగా చూపిందని ఆయన పేర్కొన్నారు. విలీనీకరణకు ముందున్న ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ప్రకారము ఉపాధ్యాయ పోస్టులు ప్రకటించి ఆమేరకు నియామకాలు చేపట్టాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావలసిన భవిష్యనిధి, జీవితభీమా, సంపాదిత శెలవు, పిఆర్సి, డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం 12వ పిఆర్సి ప్రకటించి నెలలు గడుస్తున్నా నేటికీ ఛైర్మన్ విధులలో చేరకపోవడం వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతుందని, కాబట్టి వెంటనే తాత్కాలిక భృతి(ఐ ఆర్) ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జిపిఎస్ స్థానే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.

**త్వరలోనే రాష్ట్ర వ్యాపిత పోరాటాలు :** ఉపాధ్యాయులు విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్టియు త్వరలోనే రాష్ట్ర వ్యాపిత పోరాట కార్యక్రమాలు చేపడుతుందని, ఫిబ్రవరి 17, 18 తేదీలలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నిర్వ హించబోవు రాష్ట్ర కౌన్సిలు సమావేశంలో భవిష్యత్ పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఇటీవల కర్నూలులో నిర్వహించిన ఎస్టీయూ 7వ సంవత్సరాలు వజ్రోత్సవ సంబరాలు సందర్భంగా పలుకార్యక్రమాలు నిర్వహించబడ్డాయని, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధనకై పోరాటాలకు సన్నద్ధమవుతున్నామని ఆయన తెలిపారు. సభకు జిల్లా ఎస్టియు అధ్యక్షులు కె కాశీవిశ్వనాథ్ అధ్యక్షత వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి శేశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు పి సుబ్బరాజు, ఎన్ఎస్ఎస్ వెంకటేశ్వరరావు, జెకె శేఖర్, సంపత్కుమార్, రామకృష్ణ, త్రినాథ్, బామిరెడ్డి, కిరణ్మయి, అశ్వని, జెకె శేఖర్, యు శ్రీను, పియుయు సత్యనారాయణరాజు, రామరాఘవ, రమాదేవి, ఎన్ అర్జున్కుమార్, ఎస్ఎం జాన్, డియుఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభినందన సభలో అంగన్వాడీలు

**విశాలాంధ్ర - వేలేరుపాడు :** 42 రెండు రోజులు నిరవధిక సమ్మె చేసి తమ డిమాండ్లను సాధించుకున్న అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆదివారం అభినందన సభ నిర్వహించారు. జీ.వెంకటేశ్వరి, పి.లీలావతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బుచ్చిబాబు, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి గంధం అంజమ్మ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో అనేక ఏళ్లుగా పని చేసన్న అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని వెనుకడుగు వేయని పోరాటం కొనసాగించారని వారి పోరాట పటిమను అభినందించారు. వేతనం పెంచడం తప్ప మిగిలిన అన్ని విషయాలను సాధించుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. అయినప్పటికీ వేతనం పెంపు అతి ముఖ్యమైనదని దాని ద్వారానే చిరు ఉద్యోగుల భవిష్యత్తు బాగుంటుందన్నారు. వేతనం పెంపు గురించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సాధించుకుందామన్నారు. సమిష్టిగా పోరాటం చేయటం వలనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రభుత్వం సానుకూలంగా ప్రకటించిన నిర్ణయాలను తెలియజేశారు. భవిష్యత్తులో ఏక నిర్ణయంతో మరిన్ని సమస్యలపై సంఘం అండతో పోరాటం చేద్దామని పేర్కొన్నారు. సమ్మె చేస్తున్న కాలంలో మద్దతు పలికిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కౌలురీ సైదా, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, సీపీఐ, ఏఐటీయూసీ మండల కార్యదర్శులు బాడిశ రాము, కారం దారయ్య, నాయకులు కరటం వెంకటేశ్వర్లు, మడకం భద్రమ్మ, కెచ్చల భవాని, పురెం దాయమ్మ, ఆశ వర్కర్లు దాసరి రేవతి, కారం కుమారి పాల్గొన్నారు.

# డిఎస్సీ ఊరింపేనా...?

### - నోటిఫికేషన్ అంటూ ఉత్తుత్తి ప్రకటనలు...

**విశాలాంధ్ర బ్యూరో ఏలూరు:** ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డి ఎస్ సి నోటిఫికేషన్ పై ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం అయ్యింది. అదిగో ఇదిగో అంటూ గత కొద్ది నెలలుగా ప్రభుత్వం నిరుద్యోగ ఉపాధ్యాయులను ఊరిస్తోంది. తాము అధికారంలోకి వస్తే ఏటా డీ ఎస్ సి నోటిఫికేషన్ ఇస్తామంటూ వాగ్దానం చేసిన జగన్ మాట తప్పారు. ఎన్నికల నేపథ్యంలో చివరి సంవత్సరంలో నైనా నోటిఫికేషన్ వస్తుందని అంతా భావించారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సైతం నోటిఫికేషన్ ఇస్తున్నామంటూ ప్రకటించడంతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. ప్రభుత్వం వైపు నుంచి మాత్రం ఎటువంటి ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో నోటిఫికేషన్ వస్తుందా..? లేదా...? అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి హయాంలో అక్టోబర్ 25 2018 న చివరిసారిగా నోటిఫికేషన్ వెలువడింది. ఆ తర్వాత ఉపాధ్యాయ ఉద్యోగ నియమాకాలు జరగలేదు. దీంతో వేలాదిమంది నోటిఫికేషన్ కోసం ఆత్రంగా ఎదురుచూస్తున్నారు. డీ ఎస్ సి నోటిఫికేషన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఆవైపుగా అడుగులు మాత్రం పడటం లేదు. నోటిఫికేషన్ కోసం జిల్లాల నుంచి వివరాలు సైతం తీసుకోలేదని తెలిసింది. ఏడాదిన్నర కిందట అధికారులు పంపిన వివరాలు మినహా కొత్తగా ఏమీ పంపలేదని సమాచారం. దీంతో డి ఎస్ సి నోటిఫికేషన్ మాట ఉత్తదే అన్న చర్చ జరుగుతోంది.

**ఉద్యోగాల భర్తీ వద్దంటూ ప్రత్యేక ఆదేశాలు...**

ఉద్యోగుల భర్తీపై ఆర్థిక శాఖ ఇటీవల జారీ చేసిన ఆదేశాలు నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేశాయి. ఏ ప్రభుత్వ శాఖలోనూ ప్రస్తుతం కొత్తగా ఉద్యోగాల భర్తీకి ప్రతిపాదనలు పంపొద్దని సూచించినట్లు తెలుస్తోంది. పోస్టుల అప్ గ్రేడేషన్, కొత్త పోస్టుల ఏర్పాటుకు సన్నాహాలు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వం సూచించినట్లు వార్తలు వస్తున్నాయి. చివరకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను సైతం నియమించొద్దంటూ ఉత్తర్వులు వెలువరించింది. ఈ నేపథ్యంలో డీ ఎస్ సి నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు లేవని విద్యాశాఖకు చెందిన అధికారులు తెలుపుతున్నారు. నోటిఫికేషన్ ఇస్తామని గురించి ప్రభుత్వం తమను మోసం చేసిందంటూ పలువురు నిరుద్యోగ అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు వస్తుండడంతో నిరుద్యోగుల ఆగ్రహాన్ని చల్లార్చడానికి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ నోటిఫికేషన్ ప్రకటనలు చేస్తున్నారంటూ మండిపడుతున్నారు.

**నిరుద్యోగులు తీవ్ర నిరాశ నిస్పృహలు...**

డీ ఎస్ సి నోటిఫికేషన్ ఇక వచ్చే అవకాశం లేకపోవడంతో నిరుద్యోగులలో తీవ్ర నిరాశ నిస్పృహలు నెలకొన్నాయి. సుమారు ఆరేళ్లుగా నోటిఫికేషన్ లేకపోవడంతో బీఈడీ, డి ఈ డి కోర్సులు చేసిన వారు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలలో ఉపాధ్యాయులుగా చేరిపోయారు. కొంతమంది ప్రైవేటు ఉద్యోగాలలో పనిచేస్తున్నారు. మరి కొంతమంది వాలంటీర్లుగా సేవలు అందిస్తున్నారు. విద్యాశాఖ మంత్రి గత కొద్ది నెలలుగా డి ఎస్ సి కి సంబంధించి ప్రకటన చేయడంతో నిరుద్యోగ ఉపాధ్యాయులు అంతా ప్రిపరేషన్ మొదలుపెట్టారు. మరి కొంతమంది శిక్షణా కేంద్రానికి సైతం పయనం అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. కొత్త ఉద్యోగాల భర్తీ వద్దంటూ ఆర్థిక శాఖ జారీ చేసిన ఆదేశాలతో వారు నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయారు.

## గ్యాస్ట్రో సర్జరీపై పిఎంపిలు అవగాహన పెంచుకోవాలి

**విశాలాంధ్ర - గణపవరం:** గ్యాస్ట్రో సర్జరీపై పిఎంపి లు అవగాహన పెంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తెలియపరచాలని భీమవరం వినాయక హాస్పటల్ డాక్టర్ జి గజపతిరాజు అన్నారు. ఆదివారం వినాయక హాస్పిటల్ వారిచే అవగాహన సదస్సు, సర్వ సభ్య సమావేశం గణపవరం మండలం పి.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షులు మండల సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. కమ్యూనిటీ పార మెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అససియేషన్ గణపవరం ,నిడమర్రు మండలాల సభ్య పాల్గొన్నారు.అవగాహన సదస్సు సరిపల్లి సాయిబాబా మందిరం నందు సమావేశం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఏ ఆర్ కె పరమేశ్వర్లు మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీన విజయవాడ లో జరుగే క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ కి అందరు హాజరు కావాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి జయరామ్, గణపవరం మండల ప్రదన కార్య దర్శి వి ఎస్ శ్రీనివాసరావు, నిదవ ్రరు మండల అధ్యక్షులు సిహెచ్ ఎన్ మూర్తి, రెండు మండలాల సభ్యులు పాల్గొన్నారు.

## వెంకయ్య నాయుడును అభినందించిన మాగంటి బాబు

**విశాలాంధ్ర - కైకలూరు:** మాజీ ఉపరాష్ట్రపతి మాన్యశ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు పద్మ విభూషణ్ పురస్కారం వచ్చిన సందర్భంగా ఆదివారం మాజీ మంత్రివర్యులు ఏలూరు పార్లమెంట్ మాజీ సభ్యులు ,మాజీ మంత్రి మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) హైదరాబాద్ బంజారాహిల్స్ లోని వారి స్వగృహానికి వెల్లి వెంకయ్య నాయుడు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మాగంటి బాబు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని భారత దేశం నలుములల కు విస్తరింపజేసిన మహ నీయులలో వెంకయ్యనాయుడు అని కొని ఆడారు.మి బాటలో యువత కూడా ముందు కు రావాలని అన్నారు.అనంతరం మాగంటి వెంకటేశ్వరరావు(బాబు) వెంకయ్య నాయుడు ఆశీర్వదించి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.

## జాతీయస్థాయి హ్యాండ్ పోటీలు ప్రారంభం

**విశాలాంధ్ర- ఉంగుటూరు:** ఏపీ 45వ అండర్- 19 బాలుర రెండు రోజుల పాటు జరిగే హ్యాండ్ బాల్ క్రీడాపోటీలు ఆదివా రం ఉంగుటూరు మండలం నారాయణపురం చింతలపాటి బాపిరాజు క్రీడా ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి, రాష్ట్రంలో 15 జిల్లాలల నుంచి 300 మందికి పైగా క్రీడాకారులు, కోచ్, మేనే జర్లు వచ్చారు. వచ్చిన క్రీడాకారులకు నారాయణపురం సర్పంచ్ దిడ్ల అలకనంద శ్రీనివాస్ భోజన ఏర్పాట్లు చేశారు. లీక్ కమ్ నాకవుట్ పద్ధతిలో పోటీలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎంపికయిన టీమ్ వచ్చే నెలలో షోలాపూర్లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ పోటీల్లో రాష్ట్రం తరుపున ఆడ తారని ఏపీ స్టేట్ సెక్రటరీ సి. శ్రీనివాస్ వెల్లడించారు.

**తొలిరోజు విజేతలు..**

ప్రకాశం పై కర్నూలు 16 పాయింట్లతో గెలుపొందింది. కడపపై పశ్చిమ గోదావరి 17, గుంట రు పై నంద్యాల 13, అనంతపురంపై విజయనగరం 13, కృష్ణాపై విశాఖ 14, తూర్పుగోదావ రిపై అనంతపురం 8, ప్రకాశంపై పశ్చిమ గోదావరి 27, గుంటూరుపై పల్నాడు 5, కర్నూలు పై పశ్చిమగోదావరి 19 పాయింట్లతో తొలిరోజు మ్యాచ్లో విజయం సాధించినట్లు ఏలూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి ఆదిరెడ్డి సత్యనారాయణ వెల్లడించారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారించాలి

**విశాలాంధ్ర -భీమవరం:** ఈ నె 31న ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీర్ఘ కాలంగా అపరిష్కృంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించి తగు ఉత్తర్వులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని ఏపీటీఎఫ్-1938 పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం భీమవరంలో జరిగిన ఏపీటీఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఏపీటీఎఫ్-1938 రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హృదయరాజు, చిరంజీవి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ సమర్పించినట్టు వివరించారు. 2004కు ముందు ఉపాధ్యాయ, ఉద్యోగ నియామకాలపై నోటిఫికేషన్ జారీ చేయబడి 2004 తరువాత నియామకం కాబడిన ఉపాధ్యాయులకు, ఆయా శాఖల ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57ను అనుసరించి పాత పెన్షన్ విధానం (ఓ పి ఎస్) అమలును ఆమోదించాలని, 2019 జూన్ నుండి నేటిదాకా సిపిఎస్ రద్దు మరియు విద్యా రంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆయా సందర్భాల్లో చేసిన పోరాటాల సమయంలో పెట్టిన కేసులను ఉపసంహరించుకోవడం అనే అంశాన్ని ఆమో దించాలని రమణ డిమాండ్ చేశారు. 12వ పీఆర్సీ ఆలస్యమవుతున్నందున మధ్యంతర భృతి 35% శాతం ఆమోదించాలని,డియస్సీ నిర్వహించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, బోధనా రంగంలో ఉన్న ఎం.టి.యస్ ఉపాధ్యాయులను ప్రత్యేక ప్రాతిపదికన రెగ్యులర్ చేయాలని రమణ కోరారు. కార్యక్రమంలో భీమవరం శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుమలేశ్వరి, శ్రీవల్లి, నర్సాపురం డివిజన్ కన్వీనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి

### - జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి

**విశాలాంధ్ర -భీమవరం:** పేదలకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టేందుకు అన్ని ముందస్తు చర్యలు పూర్తి చేయాలని సంబందిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు.కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి పేదల ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్స్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నూతన ఫార్మేట్ ద్వారా లబ్ధిదారులను హక్కుదారులుగా రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియను పగడ్బందీగా రూపొందించాలన్నారు. జిల్లాలో అర్హత కలిగిన 76 వేల పట్టాదారులున్నారని, 62 వేలు మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన 14 వేలు మ్యాపింగ్ ప్రక్రియపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కె. సంగీత్ మాథుర్, సూపరింటెండెంట్ రాంబాబు, డిప్యూటీ తాహాసిల్దార్ నాగార్జున, ఐటీ ప్రతినిధి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు- మార్టేరు రోడ్డు నిర్మాణము విస్తరణ పనులకు శంకుస్థాపన

**విశాలాంధ్ర- పోడూరు:** ఆచంట, పెనుమంట్ర, పోడూరు మండలాల్లో ఆదివారం చేపట్టిన పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలు కార్యక్రమాలలో భాగంగా పాలకొల్లు -మార్టేరు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణము, విస్తరణ పనులకు పోడూరు మండలం కవిటం వంతెన వద్ద శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు, జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ, ఆచంట ఎమ్మెల్యే చెరుకూరి శ్రీరంగనాథరాజు లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొయ్యే మోషేను రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చెయ్యటంతో పాటు అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ రూ.25 కోట్ల వ్యయంతో మార్టేరు పాలకొల్లు రోడ్డు విస్తరణ నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు.రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల గోపి, జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, సర్పంచ్ చుట్టుగుల్ల పూర్ణిమ, వైసీపీ నాయకులు సూరిబాబు, పిల్లి నాగన్న, ఏసుబాబు, పాల్గొన్నారు.

# విశాలాంధ్ర గోదావరి జిల్లా

## కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

## ఢిల్లీ పరేడ్లో ఆంధ్రా హల్చల్..

**విశాలాంధ్ర ఏలూరు :** ఢిల్లీ పరెడ్లో ఆంధ్రా బృందం హల్చల్ చేసింది. ఆయూష్ శాఖ కేంద్ర మంత్రి శరభానంద్ సోనోవాల్, ఆంధ్రప్రదేశ్ ఆయూష్ కమీషనర్ డాక్టర్ ఎస్బీ రాజేంద్రకుమార్ ఇండియన్ రెవిన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) నేతృత్వంలో జోనల్ క్విజ్ గా ప్రతిభ కనబరిచిన యోగా శిక్షకులను ఎంపిక చేసి, ఢిల్లీలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు పంపారు. ఈ సందర్భంగా జోన్ 2 ఆయూష్ విభాగ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వెంకట కృష్ణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు యోగాలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఆయూష్ డిస్పెన్సరీల్లో రోగులకు, ప్రజలకు, విద్యార్థులకు నిత్యం యోగాపై అవగాహన కల్పిస్తూ యోగాంధ్రగా తీర్చిదిద్దుతున్న నలుగురు యోగా శిక్షకులను ఎంపికచేసి వారితో సహా ఢిల్లీలో కర్తవ్యపాత్ పరెడ్లో పాల్గొన్నామని డాక్టర్ వెంకట కృష్ణ తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి యోగాశిక్షకులను మెమొంటోలు, సర్టిఫికెట్, దుశ్శాలువాలతో సత్కరించారు. ఇంతటి భాగ్యం కల్పించడం తమ పూర్వజన్మ సుకృతమని ఏలూరు జిల్లాకు చెందిన యోగా శిక్షకుడు కొత్తపల్లి వినోద్ కుమార్ , భార్య కొత్తపల్లి రమ్యతులసి, అనంతరంపురం నుంచి కటకం కృష్ణవేణి, భర్త అమరనాథరెడ్డి, టెక్కలి నుంచి గేదెల వెంకటచంద్రశేఖరరావు, భార్య సుజాత, గుంటూరు నుంచి బొమ్మలాపురం నరశింహారావు, శివజ్యోతిలు అభిప్రాయపడ్డారు. ఈ వేడుకల్లో ఆయూష్ విభాగ కన్సల్టెంట్ డాక్టర్ జి రంగనాథ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తా: కొత్తపల్లి

**విశాలాంధ్ర నరసాపురం:** రాబోయే ఎన్నికలలో పోటీ చేస్తానని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు ప్రకటించారు. ఆదివారం తన నివాసంలో అనుచరులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మనోభావాలను కార్యకర్తలకు వ్యక్తపరిచారు. అనంతరం సుబ్బారాయుడు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కార్యకర్తలు, నాయకులు, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. పొత్తుల భాగంగా అభ్యర్థుల జాబితా విడుదలకు రెండు వారాలు పట్టే అవకాశం ఉందన్నారు. ఎట్టి పరిస్థితులలో రానున్న ఎన్నికలలో పోటీ చేయడం తథ్యం అన్నారు. నరసాపురం నియోజకవర్గన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. అభివృద్ధి విషయంలో స్వార్థం చూసుకోలేదని జనసంఖ్య చూడకుండా రోడ్లు వంతెనలు నిర్మించానని వివరించారు. ప్రజల కోసమే పాటుపడ్డానని తెలిపారు. ఈ ఎన్నికలలో కొత్తపల్లి సత్తా చాటుదామని పిలుపునిచ్చారు.

## చంద్రబాబును బీసీలు నమ్మరు.....

### - బాలం సత్యనారాయణ

**విశాలాంధ్ర -ఉండి:** చంద్రబాబుని నమ్మే పరిస్థితిలో బీసీలు లేరని వైకాపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బాలం సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ బీసీలకు పెద్దపీట వేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాని విడుదల చేశారన్నారు. కుప్పంలోనూ, మంగళగిరిలోను బీసీ అభ్యర్థులను నిలబెట్టి చంద్రబాబు లోకేష్ లపై వైసిపి అభ్యర్థులు భారీ మెజారిటీ సాధించే దిశగా సిద్ధం అవుతున్నట్లు ఆయన తెలిపారు. పాలేరు సభలో చంద్రబాబు మాట్లాడుతూ మైనింగ్ గురించి తెలియని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గనుల శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారని మాట్లాడటం ఆయన విజ్ఞతకే నిదర్శనం అన్నారు. బీసీలంతా జగన్ కి రుణపడి ఉన్నామని వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## భూహక్కుల , అసైన్డ్ భూముల చట్ట సవరణను రద్దు చేయాలి

### - 31న ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా

**విశాలాంధ్ర-ఏలూరు:** రైతులకు, వ్యవసాయ కార్మికులకు, దళితులకు, గిరిజనులకు, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే భూ యాజమాన్య హక్కుల చట్టం - అసైన్డ్ భూముల చట్ట సవరణను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు.ఆదివారం ఏలూరులోని అన్నే భవనంలో జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ అధ్యక్షత వహించారు. ముందుగా తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా బి కె యం యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహనరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్ డాంగే,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఓ.శైలజ, ఎస్సీ ఎస్టీ అంబేద్కర్ మిషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం సంతోష్ కుమార్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ సెల్ మాజీ సభ్యులు మేత అజయ్ బాబు, ఏలూరు బార్ అసోసియేషన్ కార్యదర్శి జిల్లెల్లమూడి ప్రసాదరావు, తదితరులు మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం 2023 అక్టోబర్ 31న జారీ చేసిన జీవో 512 ద్వారా తీసుకువచ్చిన భూ యాజమాన్య హక్కుల చట్టంలో అత్యంత ప్రమాదకరమైన నిబంధనలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భూ హక్కుల చట్టం, అసైన్డ్ భూముల చట్ట సవరణ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న ఉదయం గం.10లకు ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు పుప్పాల కన్నబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కోన శ్రీనివాసరావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు గౌడు రంగబాబు,ఆర్.రంగారావు, కె ఎస్ ఎస్ మూర్తి, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎం.ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు.

## కాయకూరలు ఆరోగ్యానికి రక్షణ

**విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం:** జీవశక్తిని అందించే ఆహారం కాయగూరలని వాటి వినియోగం ద్వారా ప్రతి వారూ ఆరోగ్య రక్షణ పొందవచ్చునని ప్రముఖ వెజిటబుల్ థెరఫిస్ట్ సన్ స్పిరిట్యు వల్ సొసైటీ వ్యవస్థాపకులు విక్రమాదిత్య తెలిపారు.ది జంగారెడ్డిగూడెం పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ నిర్వహణలో పట్టణంలోని శ్రీగౌరీ సుభద్ర పిరమిడ్ ధ్యానమందిర అనుబంధ మైత్రేయ మందిరంలో ఆదివారం ఆరోగ్య అవగాహన సదస్సుజరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విక్రమాదీత్య కాయగూరల వాడకం ద్వారా ఆరోగ్య పరిరక్షణ అనే అంశంపై అవగాహన కలిగించారు. పిరమిడ్ ట్రస్ట్ అధ్యక్షులు కాకి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి తటవర్తి కృష్ణ స్వాగతం పలికారు. కొలనువాడ శిరీష, పాలడుగుల సురేష్ పాల్గొన్నారు. కూరగాయలతో తయారుచేసిన ప్రత్యేక శిబిరాన్ని ట్రస్ట్ ఏర్పాటు చేయగా విక్రమాదిత్య ప్రారంభించారు.పట్టణం లోని పలు రంగాల ప్రముఖులు, ఆరోగ్యాభిలాషులు, ధ్యానులు,ఆధ్యాత్మిక , ధార్మిక మార్గంలోని వారు పాల్గొన్నారు.

## దాళ్వా వరి నాట్లు

**విశాలాంధ్ర - లింగపాలెం :** లింగపాలెం మండలంలో మిచౌంగ్ తుఫాను వలన కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు పడడం వలన చెరువుల్లో నీరు చేరి భూగర్భ జలాలు పెరిగాయి. దీంతోపాటు తమ్మిలేరు రిజర్వాయరులో పుష్కలంగా నీరు ఉండడంతో దాళ్వావరి నాట్లు వేయడం ప్రారంభించారు. మండలంలోని యడవల్లి, కొణిజర్ల, టిసిహెచ్ఆర్పాలెం, ధర్మాజీగూడెంలలో రిజర్వాయరు నీటిని నమ్ముకుని దాళ్వా వరి సాగు చేస్తున్నారు. కలరాయనగూడెం, అయ్యపరాజుగూడెం, అన్నపనేనివారిగూడెం, కె.గోకవరం చెరువుల్లో నీరు చేరడంతో చెరువులు, బోర్ల ఆధారంతో వరి సాగు చేస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటికి 1500 ఎకరాలు నాట్లు వేసినట్టు వ్యవసాయాధికారులు వెల్లడించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది విస్తీర్ణం తక్కువ అయినా చెరువులు నీరు లేక ఎండిపోతున్న సమయంలో వచ్చిన తుఫాను దాళ్వాకు ఎంతో ఉపయోగపడిందని రైతులు అంటున్నారు. మండలంలో పరిశీలిస్తే ఖరీఫ్ సీజనలో 6వేల 700 ఎకరాలలో ధాన్యం పండించారు. తుఫానుకు దాదాపు 2 వేల ఎకరాలకు నష్టం వాటిల్లింది. రబీ సీజన్లో ఈ లోటును భర్తీ చేసుకోవాలని రైతన్నలు భావిస్తున్నారు.

## క్యాన్సర్ వ్యాధిగ్రస్థుడికి ఆర్థిక సాయం

**విశాలాంధ్ర - లింగపాలెం :** భోగోలులో కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న నత్తా రాజేష్, సుమలత దంపతుల కుమారుడికి మైత్రీ డవలపర్స్ వ్యవస్థాపకులు బి.వెంకట సూరారెడ్డి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ బాలునికి చెన్నై ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. పేద కుటుంబానికి చెందిన వీరికి వైద్యం నిమిత్తం సహాయం చేసేందుకు ఈయన ముందుకు వచ్చారు. ఈయనతోపాటు ముడిచర్ల గ్రామానికి చెందిన అబ్బాయిరెడ్డి ఈ కుటుంబానికి తనవంతుగా ఐదు వేలు సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో లింగపాలెంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, సూరారెడ్డి, సర్పంచ్ శాంతారావు పాల్గొన్నారు.